క్లుప్తంగా

దళితరత్న అవార్డు ప్రదానం



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, దళిత సామాజిక ఉద్యమకారుడు కూనపురి నీలేష్ రాయ్‌కు దళితరత్న అవార్డును ప్రదానం చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్ల చేతుల మీదుగా హైదరాబాద్‌లో మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఆదివారం ప్రదానం చేశారు.

ఆలయానికి వెండి బహూకరణ



గార్ల: గార్ల సమీపంలోని మర్రిగూడెం వేంకటేశ్వరస్వామికి ఖమ్మంకు చెందిన దాత పుల్లఖండం సురేష్ దంపతులు ఆదివారం దేవాలయంలో అర కేజీ వెండిని బహూకరించారు. దేవాలయంలో వాకిలి నిర్మాణం కోసం దాతలు బహూకరించిన వెండిని వినియోగిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌చంద్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా బుజ్జి, రమేష్‌బాబు, శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

చీరల పంపిణీ



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వాసవి క్లబ్ హోం ఆధ్వర్యంలో క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు పాలకుర్తి గాయత్రి పెళ్లిరోజు సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత వేమిశెట్టి కిషోర్ కుమార్, రవ్వ గీత, వేమిశెట్టి కిషోర్, ఆయా క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు సోమరజని కుమార్, వేమిశెట్టి సునీత, ప్రతాపని పుష్ప, సోమ రాధాకృష్ణ, కోశాధికారి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బలగం సినిమా ప్రదర్శన



పెద్దవంగర: తెలంగాణ పల్లెలోని ప్రతి గడపలో యథార్థ సంఘటనలు కళ్లకు కట్టిన 'బలగం' సినిమా ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోందని సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనర్సింహారెడ్డి దంపలు సొంత ఖర్చులతో ప్రొజెక్టర్ ద్వారా బలగం సినిమా ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు జాటోతు నెహ్రూ నాయక్, పసులేటి వెంకట్రామయ్య, రెడ్డబోయిన గంగాధర్, రాచకొండ వెంకన్న పాల్గొన్నారు.

రూ.6వేల పింఛన్ ఇవ్వాలి



నెహ్రూసెంటర్: పెరిగిన ధరలకు అనుగుణంగా దివ్యాంగులకు ఇస్తున్న రూ.3,016 బదులుగా రూ.6వేల పింఛన్ ఇవ్వాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మంద కొమురమ్మనగర్ కాలనీలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26వ తేదీన వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో ఎంఎస్‌పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య, ఎండీ పాషా, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, వెంకన్న, వీరన్న, మోహన్, వీరస్వామి పాల్గొన్నారు.

రోజంతా నిలిచిన విద్యుత్ సరఫరా

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడంతో 24గంటలకు పైగా విద్యుత్ సరఫరా నిలిచింది. అంబేడ్కర్‌నగర్, శాంతినగర్ పరిసరాలకు అంబేడ్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కొద్ది రోజుల క్రితం కాలిపోగా మరో ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. శుక్రవారం రాత్రి రెండో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో శనివారం రోజంతా విద్యుత్ సరఫరా నిలిచింది. రాత్రి 10 గంటల ప్రాంతంలో విద్యుత్ సిబ్బంది రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయించి అంబేడ్కర్ నగర్ చేర్చారు. అర్ధరాత్రి ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చి సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ శాఖ ఏఈ కిరణ్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చే పనులను పర్యవేక్షించారు.

'ఉపాధి'లో అక్రమాలకు చెక్

- పని చేస్తేనే కూలి డబ్బులు
- ప్రత్యేక యాప్ అమలు
- ఫీల్డ్ అసిస్టెంట్లకు సిమ్‌కార్డుల జారీ



గూడూరు: ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో ఫొటో తీస్తున్న ఎఫ్‌ఏ (ఫైల్)

గూడూరు: వలసలను తగ్గించి, కూలీలకు పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక యాప్ రూపొందించింది. ఈయాప్ ద్వారా పనులు జరిగే చోట కూలీల హాజరును పక్కాగా అమలు చేస్తున్నారు. అందుకోసం ఫీల్డ్ అసిస్టెంట్లకు సిమ్‌కార్డులు అందించారు. గతంలో కొందరు కూలీలు పనులకు హాజరుకాకపోయినా పనులకు వచ్చినట్లు చూపేవారు. సామాజిక తనిఖీల్లో ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన అధికారులు జనవరి నుంచి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం (ఎన్ఎంఎంఎస్) యాప్ ద్వారా హాజరు తీసుకుంటున్నారు. కొంతకాలం ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో ఈవిధానం అమలు చేయడానికి అధికారులకు కష్టంగా ఉండేది. ప్రభుత్వం తిరిగి ఎఫ్‌ఏలను విధుల్లోకి తీసుకోవడంతో ఈ యాప్ ద్వారా పనిచేసే చోట కూలీల హాజరు శాతాన్ని పక్కాగా అమలు చేస్తున్నారు. దీంతో అక్రమాలకు అడ్డుకట్ట పడినట్లయింది. గతంలో ఒక వర్క్ ఐడీ కింద 20మందికి మించితే ఆ గ్రూప్ ఫొటో నమోదు చేయాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఒక వర్క్ ఐడీ కింద పనిచేసే చోట పనులు చేస్తున్న వారి ఫొటోలను విడివిడిగా తీసి యాప్ ద్వారా అప్‌లోడ్ చేస్తున్నారు. ఐతే ఫొటో తీసుకున్న తరువాత ఇంటికి వెళ్తారనే ఉద్దేశంతో మొదట తీసిన తరువాత వెళ్లే ముందు కూడా వారి ఫొటోలను తిరిగి తీస్తున్నారు. ఈవిధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు ఫీల్డు అసిస్టెంట్లకు నెలకు 30జీబీ కల్గిన సిమ్‌కార్డులు ఇస్తున్నారు. గూడూరు మండలంలో 14311 జాబ్ కార్డులు ఉండగా, జిల్లా వ్యాప్తంగా 1,40,508 జాబ్ కార్డులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

సమస్యలు వస్తున్నాయి..



యాప్ వినియోగంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. పని చేసే చోట తప్పనిసరిగా ఫొటో తీయాల్సి వస్తుంది. గ్రామంలో వివిధ చోట్ల పనులు చేస్తున్నపుడు ఫొటోలు అప్‌లోడ్ చేయడం ఇబ్బందిగా ఉంది. అయితే యాప్ వినియోగం వల్ల పనులు పారదర్శకంగా జరుగుతున్నాయి.

– రాజు, ఫీల్డ్ అసిస్టెంట్, తీగలవేణి

అక్రమాలకు తావులేదు



కూలీల హాజరు వివరాలు తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయిస్తున్నాం. దీంతో అక్రమాలు జరిగేందుకు తావులేదు. కానీ అప్పట్లో ఎఫ్‌ఏలు లేక వాడలేదు. వారిని తిరిగి తీసుకోవడంతో యాప్ వినియోగాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం.

– బన్సీలాల్, ఏపీఓ గూడూరు

కోతుల బెడదను అరికట్టాలి



మండల కేంద్రంలో సంచరిస్తున్న కోతుల గుంపు

గార్ల: గార్ల మండలంలో కోతుల బెడదను నివారించాలని మండల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇంటి తలుపులు తీసి ఆదమరిస్తే చాలు, కోతులు దర్జాగా ఇళ్లలో చొరబడి వండిన వంటకాలను ఎత్తుకెళ్లి తింటున్నాయి. ఎదురు తిరిగితే మనుషుల మీదికి ఎగబడి కరుస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడదకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్షలు

డోర్నకల్: మండలంలోని చిలుకోడు శివారు మోడల్ స్కూల్‌లో ఆదివారం ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 7నుంచి 10వ తరగతిలో ప్రవేశాలకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. ఉదయం పరీక్షకు 181మంది, మధ్యాహ్నం 168 మంది విద్యార్థులు హాజరయ్యారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆంగోత్ లక్ష్మా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను పరీక్షను పర్యవేక్షించారు.

ఆత్మహత్యాయత్నం

తొర్రూరు రూరల్: మండలంలోని అరిపిరాల గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం కోట నాగేశ్వర్ (64) అనే వృద్ధుడు కొన్ని నెలలుగా అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఈక్రమంలో మనస్థాపానికి గురైనా కోట నాగేశ్వర్ అనే వ్యక్తి బ్లేడ్‌తో తన గొంతును కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

తొర్రూరు: పేపర్ లీకేజీతో నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం మోసగించిందని ప్రజాపంథా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ప్రజాపంథా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవి మాట్లాడుతూ.. పకడ్బందీగా నిర్వహించాల్సిన గ్రూప్–1 పరీక్ష పత్రాలు లీక్ కావడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఈనెల 18న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే నిరుద్యోగ గర్జనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, నాయకులు వెంకటేశ్వర్లు, పాపారావు, అనిల్, నవీన్, యాకయ్య పాల్గొన్నారు.

మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం



పూజలో పాల్గొన్న భక్తులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీసాయి మందిరంలో షిర్డిసాయినాథుడికి ఆదివారం నూతనంగా వెండి సింహాసనం ఏర్పాటు చేశారు. అదేవిధంగా వేదపండితులచే, వేదంపఠిచే సాయి కుటుంబ సభ్యులచే ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పూజా కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా జరిపించారు. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీసత్యసాయి ఈశ్వర మహాలింగానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో వందనం కమల్‌కుమార్, చంద్రప్రకాశ్, రామకృష్ణ, ప్రదీప్, ఓంప్రకాశ్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురవుతున్న శిఖం భూమి

డోర్నకల్: డోర్నకల్ పట్టణ శివారు బందం చెరువు శిఖం భూమిని అధికార పార్టీ నేత ఆక్రమించుకుంటున్నారని చెరువు కింద పంటలు సాగు చేస్తున్న రైతులు ఆరోపించారు. బందం చెరువు కింద వ్యవసాయ భూములు సాగు చేస్తున్న రైతులు కొత్త రాంబాబు, దేశబోయిన లింగయ్య, గోపయ్య, సాదనాల వెంకటేశ్వర్లు, నాగరాజు, కొత్త వెంకటేశ్వర్లు తదితరులు ఆదివారం చెరువు శిఖాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. బందం చెరువు ప్రక్కన వ్యసాయ భూములకు వెళ్లే దారిని, పెద్ద చెరువు నుంచి వరదనీరు వచ్చే ప్రాంతాన్ని అధికార పార్టీ నేత ఆక్రమించుకుని మట్టిని, రాళ్లతో దారిని నింపారని ఆరోపించారు. ఆక్రమణతో పెద్ద చెరువు, బందం చెరువుకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కురవి: మొద్దులగూడెంలో..



తొర్రూరు రూరల్: కంఠాయాపాలెంలో..

కురవి: మండలంలోని మొద్దులగూడెం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 1988–89 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ హెచ్‌ఎం పద్మనాభమూర్తి, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, ప్రభాకర్, వీరయ్య, దయాకర్‌రెడ్డి, హెచ్‌ఎం శంకర్ నాయక్ పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: మండలంలోని కంఠాయాపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1991–92 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఆదివారం సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, విద్యార్థులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాసచారి, భూపాల్ రెడ్డి, రాములు, అశోక్, ప్రేమలత పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి

నెల్లికుదురు: అసంపూర్తిగా నిలిచి పోయిన బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేసి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారథిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి, వెంకటాపురం మధ్యలో నిర్మిస్తున్న హైలేవల్ బ్రిడ్జి పనులను సీపీఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. రెండు కోట్లతో చేపడుతున్న హైలేవల్ బ్రిడ్జి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందన్నారు. పనులు పూర్తి చేయకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకన్న, సత్యనారాయణ, అనిల్, కుమార్, నవీన్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మరిపెడ: అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో పేద ముస్లింలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌తో కలిసి ఎమ్మెల్యే రంజాన్ కానుకలను పంపిణీ చేశాడు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజక వర్గంలో 1000 మంది ముస్లింలను నూతన దుస్తులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర, ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారద, వైస్ ఎంపీపీ బుచ్చిరెడ్డి, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, కోప్షన్ మెంబర్ సయ్యాద్ లతీఫ్, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉగ్గంపల్లిలో ఆయన స్వగృహంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు ఆయూబ్ పాషా, బీఆర్‌ఎస్ నాయకులు, లబ్ధిదారులు ఉన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

మండల కేంద్రంలో నేడు జరిగే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమ నిర్వహన పనులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదివారం పరిశీలించారు. నిర్ణీత సమయంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, జెన్నయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మంగపతిరావు, మండల అధ్యక్షుడు రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సర్పంచ్ మల్లయ్య ఉన్నారు.

పార్టీ బలోపేతానికి పాటుపడాలి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



గుర్తింపు కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే

మహబూబాబాద్: పార్టీ అనుబంధ సోషల్‌మీడియా వారియర్స్ పార్టీ బలోపేతం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక నందన గార్డెన్‌లో ఆదివారం నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోషల్ మీడియా వారియర్స్ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు. అనంతరం సోషల్‌మీడియా వారియర్స్‌కు గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



టీ షర్టులు అందజేస్తున్న బలరాంనాయక్

మహబూబాబాద్ అర్బన్: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం బంజారా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి బలరాం నాయక్ హాజరై క్రీడాకారులకు టీ షర్టులను బహూకరించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి అందరిని ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో నెల్లికుదురు మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర నాయకులు గుట్టయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుణ్ నాయక్, బంజారా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కంటి పరీక్షలు

తొర్రూరు: ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శరత్ నేత్ర వైద్యశాల సహకారంతో ఆదివారం డివిజన్ కేంద్రంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఇట్టి సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ యాకూబ్, కోశాధికారి విజయ్‌కుమార్, ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

పెద్దవంగర: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బొమ్మకలు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం చేపట్టారు. అనంతరం బుద్ధ పద్మ, రెడ్డికుంట తండాలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ జగ్గా నాయక్, హరికృష్ణ, రామ్మూర్తి, శ్రీనివాస్, సైదులు, యాకయ్య, బీసు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ స్థాపించాలి

బయ్యారం: బయ్యారంలో ఉక్కుపరిశ్రమను నిర్మించాలి కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బయ్యారంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని హామీ ఇచ్చిన బీఆర్‌ఎస్ బయ్యారంను రాజకీయ ప్రయోజనాలకే వాడుకుంటుందన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

దంతాలపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజపెల్లి వీరన్న అన్నారు. మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో అదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 20న మండల కేంద్రంలో, 24న జిల్లా కేంద్రంలో జరుగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వరరెడ్డి, వెంకన్న, యాకయ్య, మధుకర్, ప్రవీణ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

మరిపెడ: అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక సిబ్బంది పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మరిపెడలో ఆదివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపాటు పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రఘుపాల్‌రెడ్డి, ఎండీ యాకూబ్ పాషా, శ్రీధర్‌కుమార్, దేవరాజ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బొట్టు పెట్టి ఆహ్వానం

చిన్నగూడూరు: మండల కేంద్రంలో నేడు జరిగే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉగ్గంపల్లి సర్పంచ్ బీసు పూలమ్మ, ఎంపీటీసీ ఉదయమ్మ ప్రతి ఇంటి ఇంటికి తిరిగి బొట్టు పెట్టి వినూత్నంగా ఆహ్వానించారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కేసముద్రం: హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 55 ఏళ్లు దాటిన హమాలీలకు నెలకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలన్నారు. హమాలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు: పట్టణంలోని ఆరో వార్డులో తొర్రూరు ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంగళపల్లి మేకల యాకయ్య, గౌరవ అధ్యక్షుడిగా మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కుంట కొమ్ము నాగరాజు, పల్లె సోమయ్య, కోశాధికారిగా బందు యాకయ్య, ప్రధాన కార్యదర్శి బానోతు శ్రీను, సంయుక్త కార్యదర్శిగా ఖమ్మంపాటి దినేష్, సహాయ కార్యదర్శిగా బందు వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా పాండవుల నాగన్న, ముఖ్య సలహాదారులుగా గార యాకయ్య, గుండాల వెంకన్న ఎన్నికయ్యారు.

ఎండోమెంట్‌లో చేర్చాలి

గార్ల: మండలంలోని అంజనాపురం గ్రామంలోని భాక్‌సింగ్ బావాజీ ఆలయంను ఎండోమెంట్‌లో చేర్చి అభివృద్ధి చేయాలని బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అంజనాపురంలో జరుగుతున్న భాక్‌సింగ్ బావాజీ వార్షిక ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ఆయన ఆలయంను సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు అజ్మీర వెంకన్న, ఆలయ పూజారి అభిరామ్, కాంతారావు, జయరాం, లోకేష్ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



గార్ల: రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఆదివారం సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ స్థానిక మజీద్‌లో ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్లా, హకీం, ఎండి ఖదీర్, మౌలానా, కలీం, బుడాన్, జాన్‌ఖాన్, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

నెహ్రూసెంటర్: విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు నాయకుడి వరకు ఎన్నో ఉద్యమాలు, పోరాటాల్లో పాల్గొన్న ఎంఏ మక్బుద్‌ను ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక సభ్యులు, మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమానాయక్ పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

కురవి: పీఎం మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం అనుబంధ అఖిలభారత్ కిసాన్ సభ (రైతుసంఘం) జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు కోటయ్య, కట్ల కృష్ణయ్య, అరుణ, వీరలక్ష్మీ, మల్లయ్య పాల్గొన్నారు.

పచ్చని చెట్లతో వాహనదారులకు ఆహ్లాదం..



గార్ల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో నాటిన మొక్కలు నేడు పెరిగి బీటీ రహదారి అంతా నీడమయంగా మారింది. ఈరహదారి గుండా వెళ్లే వాహనదారులు వేసవి కాలం కావడంతో కాసేపు రహదారిలో చెట్ల నీడకు సేద తీర్చుకొని వెళ్లిపోతున్నారు.

12రకాల సరుకులు పంపిణీ చేయాలి

గూడూరు: ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 12రకాల సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. మండలంలోని అప్పరాజ్‌పల్లి రేషన్ షాపు వద్ద ఆదివారం రాయితీలు కార్పొరేటర్లకు కాదు, పేదలకు ఇవ్వండి అంటూ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, మల్లయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గంగారం : రాష్ట్ర వ్యాప్తంగా చౌక డిపోల ద్వారా బియ్యం మాత్రమే కాకుండా 12 రకాల వస్తువులు ఉచితంగా అందజేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా గంగారం, కొత్తగూడ మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భిక్షం, కురుసం రంగయ్య,జోగ రామయ్య, నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌ల క్ష్మీ, ఎంపీటీసీ రామక్క, కోటి వెంకటేశ్వర్లు, అశోక్, రాము, భిక్షం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.